# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్


■ మంగళవారం ၊ 10 మార్చి 2026 ၊ ■ 10 పేజీలు


2



## నైపుణ్యంతోనే ఉజ్వల భవిష్యత్

■ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి ■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



# నిర్మల్ జిల్లాకు సాగు నీటి 'సిరి'

■ పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు లైన్ క్లియర్!

■ రూ.58.95 కోట్ల నుండి రూ.77.7 కోట్లకు సవరించిన నిధులు

■ లోకేశ్వరం మండల పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు

■ టర్న్‌కీ పద్ధతిలో నిర్మాణం.. ఐదేళ్ల పాటు కాంట్రాక్టర్‌దే బాధ్యత

■ ఐఅండ్‌సీఏడీ శాఖ ద్వారా జీవో 113 విడుదల

నిర్మల్ జిల్లాలో సాగునీటి సదుపాయాలను మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లోకేశ్వరం మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఫోర్‌షోర్ ప్రాంతంలో చేపట్టనున్న పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణానికి రూ.77.07 కోట్ల పరిమాణంతో వెరియేషన్ అంచనాకు పరిపాలన అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఐఅండ్‌సీఏడీ (మైనర్ ఇరిగేషన్) శాఖ జీవో 113ను విడుదల చేసింది. గతంలో 2021 ఫిబ్రవరి 6న ఈ పథకానికి రూ.58.95 కోట్లతో పరిపాలన అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. అనంతరం పనుల వ్యయ అంచనాలు పెరగడంతో సవరణ అంచనాను రూ.77.07 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును టర్న్‌కీ పద్ధతిలో నిర్మించి కమిషన్ చేయడంతోపాటు ఐదేళ్లపాటు నిర్వహణ బాధ్యతలు కూడా కాంట్రాక్టర్‌కే అప్పగించనున్నారు.

10



## సమష్టి కృషితో విజయం సాధ్యమైంది

■ జాతీయ వేదికపై 'పెంబి' ప్రగతి చాటిన కలెక్టర్ అభిలాష అభినవ్

■ విశాఖ వేదికకగా నీతి ఆయోగ్ 'బెస్ట్ ప్రాక్టీసెస్' సెమినార్‌లో ప్రసంగం

■ తెలంగాణ నుంచి నిర్మల్ జిల్లాకు జాతీయ స్థాయిలో మరోసారి అరుదైన గౌరవం

■ వివిధ రంగాల్లో ఫలితాలపై కలెక్టర్ అభిలాష పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌లో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు.



నిర్మల్‌లో విషాదం..

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

### చీపురు పట్టారు..

## చెత్తను తొలగించారు

■ పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్‌పై కలెక్టర్ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

■ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజర్షి షా





6

## కళ్లముందే కాలిపోయారు

■ విద్యుదాఘాతంతో ఇద్దరి దుర్మరణం ■ దండేపల్లి మండలం మ్యాదరిపేటలో విషాదం



అందరూ చూస్తుండగానే క్షణాల్లో రెండు నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. అప్పటి వరకు అక్కడే తిరిగి అందరితో మాట్లాడిన ఆ ఇద్దరూ కళ్లముందే చనిపోవడంతో వారంతా ఒక్క సారిగా షాక్‌కు గురయ్యారు. దండేపల్లి మండలం మ్యాదరిపేట గ్రామానికి చెందిన చందనగిరి నాగరాజు(35) హరిహర ట్రేడర్స్‌లో బోలెరో వాహన డ్రైవర్‌గా, మదాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ(45) మ్యాదరిపేటలో సోమవారం ఓ పెట్రోల్ బంకు నుంచి ఐరన్ స్టాండ్ తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత



## జిల్లా కలెక్టరేట్‌లో పారిశుధ్యం

# ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక డ్రైవ్

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో బాగంగా సోమవారం కలెక్టరేట్‌లో పారిశుధ్యం, ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక డ్రైవ్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ లోని డిపిఆర్ఓ, ట్రెజరీ, ఆర్డీఓ, సిపిఓ కార్యాలయాలను సందర్శించి అధికారులకు పారిశుద్యం, ఫైల్‌ల నిర్వహణపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సత్వరమే పరిష్కరించడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతిరోజూ అధికారులు కనీసం ఒకటి నుండి రెండు గంటల సమయాన్ని తమ కార్యాలయ ప్రాంగణాల శుభ్రతకు కేటాయించాలని ఆదేశించారు. కార్యాలయాల్లో పేరుకుపోయిన పాత సామాన్లు, విరిగిన ఫర్నీచర్, స్క్రాప్‌ను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేశారు. కార్యాలయాలు లోపల, వెలుపల ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కేవలం శుభ్రతకే పరిమితం కాకుండా, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాలయాల్లో ఫైళ్లను ఇక్కడక్కడ పడేయకుండా రికార్డు రూముల్లో లేదా రాక్స్‌లో పద్ధతిగా అమర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత కాలపరిమితి ముగిసిన ఫైళ్లను డిస్పోజ్ చేయాలని, ముఖ్యమైన ఫైళ్లను భద్రపరచాలని సూచించారు. పెండింగ్ ఫైళ్లను నిర్ణీత గడువులోగా క్లియర్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఐదు రోజుల్లో పురోగతిని తానే స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్ శ్వేత, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు విద్యతో పాటుగా నైపుణ్యాలు కలిగిన కోర్సులను నేర్చుకోవడంతో ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఏటీసీలో విద్యార్థులతో ఇంటరాక్షన్ ప్రోగ్రామ్‌లో ఎమ్మెల్యే పాల్గొని నూతన కోర్సులను ప్రారంభించారు. విద్యార్థులు చేసిన అసైన్మెంట్స్ ను తిలకించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు ఉపాధి అవకాశాల కోసం ఎటిసిలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కోర్సులలో రాణించి



ఉద్యోగాల్లో చేరి స్థిరపడాలన్నారు. అక్కడి నుండి లక్కారం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ , పెన్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అందజేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి టెన్త్ పరీక్షలలో 9.5 గ్రేడ్స్ దాటిన వారికి రూ. 2500 , మండల స్థాయిలో టాపర్ కి రూ. 5000, జిల్లా టాపర్ 10000 రూపాయలు బహుమతి ఇస్తానని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆశన్న, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవివాస్, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జైవంత్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రయ్, మార్సుకోల తిరుపతి, అధికారులు ఉన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలుపరచాలని పేర్కొన్నారు. త్వరలోనే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవ్వనున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలకు వెళ్లి, విద్యార్థులతో మాట్లాడి వారికి సూచనలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్‌పై అవగాహన

**జన్నారం, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో సైబర్ క్రైమ్ పై ప్రజలకు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్లు జనగామ లింగన్న, దేవన్న అవగాహన కల్పించారు, అపరిచిత లింకులు ఓపెన్ చేయకూడదని ఓటీపీలు చెప్పవద్దని బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెబితే నమ్మవద్దని అన్నారు సైబర్ క్రైమ్ అయిన వ్యక్తి 1930 కు ఫోన్ చేయగా 24 గంటల్లో డబ్బులు రికవరీ అవుతోందన్నారు.



## సింగరేణి రిటైర్డ్ కార్మికుల

# గ్రాడ్యుటీ డబ్బులు ఇప్పించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతి

**బెల్లంపల్లి, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
సింగరేణి రిటైర్డ్ కార్మికులు, గ్రాడ్యుటిపై సీలింగ్ ఎత్తివేసి, 20 లక్షలకు పెంచిన తర్వాత రిటైర్డ్ కార్మికులకు రావలసిన వారు పనిచేసిన కాలానికి రావలసిన సర్వీస్ (గ్రాడ్యుటి) చెల్లించాల్సి ఉండగా సింగరేణి యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తూ గ్రాడ్యుటి చట్టాన్ని కూడా పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవరిస్తూ కార్మికుల్ని మనోవేదనకు ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ సమస్యపై రామగుండం ఏఎల్సి కి, మరియు ఆర్ఎల్సి కి సింగరేణి అనుసరిస్తున్న వైఖరిపై పలు దఫాలుగా ఫిర్యాదు చేశారు అయినప్పటికీ దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సింగరేణి యాజమాన్య వైఖరి ఉంది. సింగరేణి నుండి రికవరీలు చేపట్టాలని కలెక్టర్ కి కూడా కేంద్ర కార్మిక శాఖ ప్రాంతీయ అధికారి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ పట్టించుకోకుండా సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నది. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పట్ల అనుసరిస్తున్న ద్వంద వైఖరికి నిరసనగా సత్వరమే చర్యలు తీసుకొని తమ రిటైర్డ్ కార్మికులందరికీ రావలసిన గ్రాడ్యుటీ బకాయిలు త్వరగా తిన ఇప్పించాల్సిందిగా వేడుకుంటూ ఈరోజు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ గారు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి తగు చర్యలకై సిఫారసు చేస్తామని రిటైర్డ్ కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. టి మణిరామ్ సింగ్, సారు. మురళీధర్, కోడి వెంకటేశం, నామని వెంకటస్వామి, గూడెల్లి రాజయ్య, ఏ శంకరయ్య, కొరపాటి గురవయ్య, మాయ మల్లయ్య, గుగులోత్, సరియా, పిట్టల నరసయ్య, గాజుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీరవెల్లి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పన

**సారంగాపూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామంలో సోమవారం, సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంచార వాహనం ఏర్పాటు చేసి, నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, బ్యాంకింగ్ వ్యవస్థతో ముడిపడి ఉన్న వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రజలంతా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ ఓబమ్మ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.













## జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ
# మహిళా దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ వ్యాపార రంగాల్లో రాణిస్తున్నమహిళల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యంగా వైద్యారోగ్య, విద్యా, పోలీసు, అంగన్‌వాడీ రంగాల్లో మహిళలు అందిస్తున్న సేవలను కొనియాడారు. అంగన్‌వాడీ సూపర్వైజర్లు బాల్య వివాహాలను అరికట్టడంలో చూపుతున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు వారి ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయని వివరించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు మెరుగైన వైద్యం అందించడంపై దృష్టి సారించాలని, ముఖ్యంగా సర్వైకల్, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నిన్నటి నుండి ప్రారంభమైన హ్యూపి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లాలోని 14 నుండి 15 ఏళ్ల బాలికలందరికీ విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న మిల్లెట్ యూనిట్లు, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ తయారీ, జూట్ బ్యాగుల తయారీ వంటి స్వయం ఉపాధి రంగాల్లో మహిళలు రాణించడం సంతోషకరమని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న వివక్షను అరికట్టి, వారికి పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించినప్పుడే 'వికసిత భారత్' 'తెలంగాణ రైజింగ్ 2047' కల సాకారమవుతుందని ఆకాంక్షించారు. మునిసిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇంటికే పరిమితం కాకుండా ఆరోగ్యం పట్ల ద్రుష్టి సారించాలన్నారు. తోటి మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికీ మనో ధైర్యాన్ని ఇస్తే మరింత ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణించి వివిధ అవార్డులు పొందిన పెందూర్ శాంత బాయి, కుమార బాగు బాయి, మర్సుకోల కళావతి, రామ బాయి ఆదివాసీ మహిళలను కలెక్టర్, మునిసిపల్ చైర్‌పర్సన్ శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన మహళలకు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ బహుమతులను అందజేసి, సంతకాల సేకరణ బోర్డుపై ఆయన సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సి అభివృద్ధి అధికారి సునీతకుమారి, కలెక్టరేట్ ఏవో వర్ణ, మహిళా కౌన్సిలర్లు ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో ప్రధానమంత్రి
# టీబి ముక్త్ భారత్

**జన్నారం, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా టీబీ ప్రోగ్రామ్ అధికారి డా. సుధాకర్ నాయక్ ఆదేశానుసారం జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారీ డా. ఉమాశ్రీ, డా. లక్ష్మి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టీబీముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా కిస్టాపూర్ గ్రామము లో ఉచితవైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు బాధితులకు ఉచితంగా కిస్టాపూర్ లో 52 మందికి ఎక్సరే 10 మందికి థెమడ పరీక్షలు హెచ్ఐవి 50 మందికి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కిస్టాపూర్ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ వార్డు సభ్యులు దీ. సురేష్. ఎస్ టి ఎస్ ప్రవీణ్. ఎక్సే టెక్నీషియన్ ఎంఎల్ హెచ్‌పి ఆశాలు పాల్గొన్నారు



## ఇచ్చోడలో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును
# సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
స్పెషలిస్ట్ మెగా ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను, చికిత్సలను ఆయన స్వయంగా పరిశీలించి సమీక్షించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సహాయంపై కలెక్టర్ ఆరా తీశారు. స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచి మెరుగైన చికిత్స అందిస్తున్నామని, మందుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, స్పెషలిస్ట్ వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఏంలు, గ్రామస్తులుజల, తదితరులు పాల్గొన్నారు.





## ఇద్దరు బీట్ ఆఫీసర్లకు
# సెక్షన్ ఆఫీసర్లుగా పదోన్నతి

**జన్నారం, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం, మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజనల్ పరిధిలోని ఇద్దరు మహిళ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు సెక్షన్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పిస్తూ సోమవారం కాలేశ్వరం జోన్ సీసీఎఫ్ బి.ప్రభాకర్ పదోన్నతి ఉత్తర్వులు జారీ చేశారు. జన్నారం అటవీ డివిజన్లోని గోండుగూడ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జె.లాల్బాయ్ కి కాగజ్ నగర్ డివిజన్లోని కర్జలి రేంజ్ లో స్పెషల్ డ్యూటీ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసరుగా పోస్టింగ్ ఇచ్చారు. ఇందనపల్లి రేంజ్ లోని భర్తన్ పేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న రూబీనతలత్ కు డివిజన్లోని జన్నారం రేంజ్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఫారెస్టు సెక్షన్ ఆఫీసరుగా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పదోన్నతి పొందినందుకు తమకు బాధ్యత మరింత పెరిగిందని అన్నారు తమకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ అటవీ సంపదను కాపాడడానికి తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు.

# ప్రజావాణి అర్జీలను తక్షణం పరిష్కరించాలి : ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్



**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 71 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన పోరాడేందుకు సిద్ధం

**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

రైతు బంధు పథకాన్ని విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని, పేదవారి ఇండ్లు కూల్చడమే కాకుండా రైతు సంక్షేమ పథకాన్ని కూడా మాయం చేస్తుండని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బూటకపు హామీలు ఇచ్చి రైతులను మోసం చేయడమే కాకుండా కొనుగోళ్లలో సైతం షరతులు విధిస్తూ రైతులకు పూర్తిగా అన్యాయం చేస్తుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతుల పక్షాన నిలబడి రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని జోగు రామన్న డిమాండ్ చేశారు. రైతుల ప్రక్షణ బీఆర్ఎస్ పార్టీ నిరసన ఆందోళన కార్యక్రమాలను చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతామన్నారు. ఆదివారం బోరజ్ మండలం లోని ఆకోలి గ్రామంలో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ప్రతి రైతు కుటుంబాన్ని కలుస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడుతోంది. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. రైతులు అధైర్య పడవద్దు అని, రైతులకు న్యాయం జరిగేలా ప్రతి రైతు కుటుంబంతో సంతకాల సేకరణ చేపట్టి గవర్నర్ ను కలవడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో రైతు బంధు నిధులు విడుదల చేసేలా రైతు గళం అసెంబ్లీలో వినిపించేలా ముందుకు పోవడం జరుగుతుందని పేర్కొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని

# కేజీబీవీ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన



**తాండూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, పట్టణ గురుకులాల్లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిస్కరించాలని టీఎస్ యూటీఎఫ్( ఖుఖీ) జిల్లా అధ్యక్షుడు చక్రపాణి డిమాండ్ చేశారు. పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన నిర్వహించి తాండూర్ కేజీబీవీ ముందు ధర్నా ( ఐష్టుతీఅఖు ) చేపట్టారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కేజీబీవీ యూఆర్ఎస్. ఎస్ఎస్ఏ లోని ఉద్యోగ ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస మూల వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని, కేర్ టేకర్లను నియమించి రాత్రి కాపలా డ్యూటీల నుంచి విముక్తి చేయాలని కోరారు. మార్చి 16న జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలకు ప్రభుత్వ స్పందించకపోతే మార్చి 20న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు లావణ్య, తాండూర్ మండల అధ్యక్షులు దేవదాస్, తాండూర్ కేజీబీవీ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్, వనరుల కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో సమగ్ర శిక్ష సిబ్బంది నిరసన

**ఆసిఫాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**



కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందవర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ నేటి వరకు అమలు చేయడం లేదన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిబ్బంది సంతోష్, అనూప్, వెంకటరమణ, తిరుపతి, సుబాష్, నగేష్, సంతోష్, కవిత తదితరులు పాల్గొన్నారు. పెంచికలపేట మండల కేంద్రంలో జరిగిన నిరసనలో కేజీబీవీ, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, రాజకమలాకర్‌రెడ్డి, కవిత, సమతకుమారి, శ్రీనివాస్, శ్యాం పాల్గొన్నారు. రెబ్బెన మండలంలోని ఎంఆర్‌సీ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు దేవేందర్, రాజేష్, సత్యనారాయణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు. వాంకిడి మండలంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు శృతిక కోరారు. సోమవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ ఎదుట కేజీబీవీ పాఠశాల ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.



## పదో తరగతి విద్యార్థులకు

# సరికొత్త మోటివేషన్

**బెల్లంపల్లి, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్షల పట్ల భయం, ఒత్తిడిని వీడి పూర్తి ఆత్మవిశ్వాసం కల్పించడం కోసం సరికొత్త మోటివేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఆదేశాల మేరకు, సోమవారం బెల్లంపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యులు విద్యార్థుల కోసంఛానెల్ ద్వారా ప్రత్యేక 'మోటివేషన్ గైడెన్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారమైన ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్రటరీ శ్రీమతి యోగితా రాణా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలలోని అత్యాధునిక స్క్రీన్ ద్వారా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించి, నిపుణులు సూచించిన మెళకువలను తెలుసుకున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు జరగనున్నాయి. పరీక్షల మధ్య లభించే విరామ సమయాన్ని వృథా చేయకుండా, పునర్విమర్శ కోసం సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వెలుతురు వంటి అన్ని కనీస వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. విద్యార్థులు ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. కార్యక్రమంలో బెల్లంపల్లి మండల విద్యాధికారి జాడి పోచయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.









# మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

## నైపుణ్యత పెంపొందించుకోవాలి - ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు

**మంచిర్యాల, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ఐ టి ఐ ప్రాంగణంలోని ఎ టి సి కేంద్రంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా పూర్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి, జన్నారం ప్రాంతాలలో ఎ టి సి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృత్తి విద్యలో నైపుణ్యత గల వారికి రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందించడం జరుగుతుందని, వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం 100 శాతం హాజరు అవ్వాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసం ఉత్పత్తి ఉత్పాదకత సరిపడా అందించేందుకు జాబ్ మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం జరుగుతుందని, నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఎ టి సి కేంద్రాలలో టాటా సంస్థ వారు ఆర్థిక సహాయాన్ని అందించి విద్యార్థులకు అవసరమైన యంత్రాలు, పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు వృత్తి నైపుణ్యత కలిగి ఉండాలని, షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా తక్కువ సమయంలో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలతో పాటు ఆసక్తి, అర్హత ఉన్నవారికి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 600 మంది అభ్యర్థులు వృత్తి విద్య నేర్చుకుంటున్నారని, వీరిలో 80 మంది విద్యార్థినుల కొరకు మూత్రశాలలు, ఇతర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ అభ్యర్థుల కొరకు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, ఇందులో 100 మంది అభ్యర్థులకు వసతి కల్పించి 3 నెలల కోర్సు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో ఐ.టి. పార్క్ మంజూరు అయిందని, పనులు వేగవంతం చేసి స్థానిక నిరుద్యోగ యువతకే కాకుండా బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి సైతం ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకు అభివృద్ధి చెందామని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ స్వయంకృషితో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్సీ దండే విఠల్

**ఆసిఫాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతా రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. సోమ వారం సిర్పూర్ టి మండలంలోని చింతకుంట గ్రామం లో రూ. 10 లక్షల వయ్యంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని. అందులో భా గంగానే రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు.

## పరీక్షా కేంద్రం తనిఖీ

**ఖానాపూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణకేంద్రం లోని ఏఆర్ఎస్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సోమవారం తహసీల్దార్ సుజాత, ఫ్లయింగ్ స్క్వాడ్ రవీందర్, బాబు సింగ్, రవికిరణ్ లతో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహి స్తున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 286 మంది విద్యార్థులు పరీక్ష రాయటానికి ఉండగా ముగ్గురు పరీక్షకు గైరాజారు అయినట్లు ప్రిన్సిపాల్ ఆనంద్ తెలిపారు.

## క్రీడలతో క్రమశిక్షణ

**బెజ్జూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలం లోని మర్దడి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ఎస్పీ మా ట్లాడారు. క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఐక్యత, క్రమశి క్షణ మరియు ఆరోగ్యకరమైన పోటీ భావం పెంపొందుతుం దని తెలిపారు. గ్రామ యువత ఇలాంటి క్రీడా కార్యక్రమా లలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కొంగ సత్యనారాయణ, మండల అధ్యక్షులు సారయ్య, మండి గ్రామ సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ మండల నాయకులు, గ్రామ యువత పాల్గొన్నారు.

## ముగవెల్లి గ్రామంలో ఉచిత సిలిండర్లు పంపిణీ

**బెజ్జూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మొగవెల్లి గ్రామంలో 30 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లను సోమవారం అందజేసి నట్లు బెజ్జూర్ డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేద పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కౌడప. శంకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఆర్ అనిల్ కుమార్ వెంకటేశం పాల్గొన్నారు.

## 26న ఖానాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**ఖానాపూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్ యొక్క ఎన్నికలు ఈ నెల 26న జరుగబోయే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 9 నుండి 11 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12 న నామినేషన్ల స్క్రూటిని, 16 వరకు నామినేషన్ల ఉపసంహరణకు ఉంటుందని ఎన్నికల అధి కారులు కామోజీ వేణుగోపాల్, షబ్బీర్ పాషా తెలిపారు. ఈ నెల 26న కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మెదటి రోజు సోమవారం మాట్టేరి రాజశేఖర్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. నామినేషన్ సందర్భంగా న్యాయవాదులు రాజురా సత్యం, శివకుమార్, కమలాకర్ పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించడం బాధ్యత

**లక్షెట్టిపేట, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రతీ ఒక్కరూ మహిళలను గౌరవించడం బాధ్యతగా తీసుకోవాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ కాసమల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం ల క్షెట్టిపేట న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మన కుటుంబ సభ్యుల్లో ఉన్న ప్రతీ మహిళకు సముచిత స్థానం కల్పించాలన్నారు. పెద్దలు చెప్పిన విధంగా ఇంట గెలిచి సమాజంలో గెలవాలని సూచించారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మన న్యాయ స్థానంలో కూడా మహిళా న్యాయవాదుల సంఖ్య ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. అనంతరం మ హిళా న్యాయవాదులను అదే విధంగా కోర్టులో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను జడ్జి శాలువాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బార్ అసో సియేషన్ అధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు నళినికాంత్, ఏజీపీ సంతోష్, సీని యర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, భూంరెడ్డి, అక్కల శ్రీధర్,




సత్యనారాయణ, సురేందర్, ప్రకా శం, సత్యం గౌడ్, సత్యం, పద్మతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత ఉపాధి రంగలవైపు ఆలోచించాలి




**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో త్వరలో ఏర్పాటు కానున్న ఎయిర్ పోర్ట్ వంటి కొత్త ప్రాజెక్టుల వల్ల స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను రానున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ లోని ఐటీఐ కళాశాలలోని అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహిస్తున్న షార్ట్ టర్మ్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సును మున్సిపల్ ఛైర్పర్సన్ బండారి అనూష సతీష్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంబించి, వాటిని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత టెక్నికల్ తో పాటు వృత్తి పరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అప్పు డే ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ సాధ్యంకావు, కావున యువత నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. అలాగే ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. యువత ఐటీఐ, ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియో గం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐటీఐ అబివృద్ధి కమిటీ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బిజెపి నాయకులు దయాకర్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలు దళారులను నమ్మొద్దు

### నేరడిగొండలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

రైతులు తమ పంటను అమ్ముకునేందుకు దళారులను నమ్మవద్దని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో పీఏసీఎస్ సొసైటీ ఆవరణలో నాఫెడ్ వారిచే తెలంగాణ మార్కుఫెడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు పంటను తీసుకొచ్చిన తొలి రైతు ను సన్మానించారు. ప్రభుత్వాలు రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు కొనుగోలు చేపట్టాలన్నారు. రైతుల సమస్యలను పరిష్కరిండం లో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నారాయణ రెడ్డి, సుధీర్ రెడ్డి, రవీందర్, రవీందర్, రవి, రాజు, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన

**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని వాసవి ఉన్నత పాఠశాల దగ్గర గల పార్కులో నిర్మల్ మున్సిపల్ కమీషనర్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ వాసవి విద్యార్థులకు సేంద్రీయ ఎరువుల తయారీ విధానాన్ని గురించి అవగాహన కల్పించారు. మన ఇంట్లో కుళ్ళి పోయిన పండ్లు కూరగాయలను, మన ఇంటి పరిసరాలలోని చెట్ల నుండి పడిన ఆకులతో సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవచ్చని విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ కమీషనర్ శ్రీ జగదీశ్వర్, ప్రిన్సిపాల్ ఎం.రాజ్ కుమార్, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఈద్గా ఏర్పాటుకు కృషి

**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో మైనార్టీలకు తో ఈద్గా, మైనార్టీ గురుకులాల్లో సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలంగాణ మైనార్టీ గురుకులాల వైస్ చైర్మన్ ఫహీమ ఖురేషి హామీ ఇచ్చారు. సోమవారం నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ అర్జుమాండ్ అలీ హైదరాబాద్‌లో కలిశారు. నిర్మల్ పట్టణంలో ఈద్గా ఏర్పాటు, నిర్మల్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యూకేషన్ ఇన్స్టిట్యూట్‌లో సౌకర్యాల మెరుగు పరచాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. నిర్మల్ పట్ట ణ అభివృద్ధిపై ముఖ్యమంత్రితో మాట్లాడి సహకరించాలని కోరారు.





# చదువును మించిన ఆయుధం మరేది లేదు

## సబ్ కలెక్టర్ మనోజ్

**తాండూర్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రతి విద్యార్థికి చదివే గొప్ప ఆయుధమని విద్యార్థులు లక్ష సిద్ధితో సాధన చేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ ఇనుకొండ సత్యసాయి దుర్గ మనోజ్ కుమార్ అన్నారు. తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువును మించిన ఆయుధం ఏదీ లేదని అందరూ విద్యను క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు వింటూ శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కృషి పట్టుదలతో ఎదగాలని ఏదైనా ఒక ఉద్యోగ రంగంలో స్థిర పడే వరకు లక్ష సాధనతో ముందుకెళ్లాలన్నారు. తాను చదువుకుంటున్న సమయంలోనే ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో పట్టుదలతో శ్రమించి విజయం సాధించానన్నారు. మళ్లీ ఇదే ప్రాంతంలో తాను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం తాను చదువుకున్న పాఠశాలలో ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. పదోపరీక్షల్లో బాగగా రాసి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తాండూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్, కరస్పాండెంట్ సురభి ఆగమ రావు, డైరెక్టర్ శరత్ కుమార్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి అమానుషం

**ప్రజాప్రతినిధులపై చర్యలు**

**తీసుకోవాలని అధికారులకు వినతి**

**నాణ్యతలోపాన్ని ప్రశ్నించినందుకు బెదిరింపులు..**

**రిపోర్టర్‌పై అక్రమ కేసులు బనాయించారంటూ ఆగ్రహం**

**మంచిర్యాల, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

కన్నెపల్లి మండల కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుపై స్థానిక ప్రజాప్రతినిధులు భౌతిక దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ, ఎంపీడీఓలకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ నిర్మాణాల్లో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టుపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని జర్నలిస్ట్ సంఘాల నాయకులు మండిపడ్డారు సామాజిక మాధ్యమాలు మరియు చీఖ 24 టీవీలో పనిచేస్తున్న రిపోర్టర్ చండే చంద్రశేఖర్, ఈ నెల 5వ తేదీన కస్తూరిబా గాంధీ బాలికల విద్యలో జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యత లోపాన్ని ఎత్తిచూపుతూ విజువల్స్‌తో సహా వార్తను ప్రసారం చేశారు ఈ వార్త ప్రసారమైన నేపథ్యంలో, ఈ నెల 7వ తేదీన సాయంత్రం సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్, ఇద్దరు వార్డు సభ్యులు మరియు కాంట్రాక్టర్ సహా సుమారు తొమ్మిది మంది కలిసి చంద్రశేఖర్‌పై దాడికి దిగారు. వార్తలు రాయడానికి నీకు అధికారం ఎవరిచ్చారు తోలు తీస్తాం, చంపేస్తాం అంటూ బూతులు తిడుతూ తీవ్రంగా బెదిరించినట్లు బాధితుడు ఆరోపించారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, దాడి చేసిన వారిపై స్వల్ప సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారని విమర్శలు వస్తున్నాయి అదే సమయంలో, దాడికి గురైన చంద్రశేఖర్‌పైనే ఎదురుగా 'ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ' కేసు బనాయించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని నాయకులు ధ్వజమెత్తారు రాజకీయంగా ఒత్తిడి తెచ్చి రాజీ చేయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి నిరాధారమైన కేసులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుపై దాడికి పాల్పడిన తొమ్మిది మందిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అక్రమ కేసు ఎత్తివేత రిపోర్టర్ చంద్రశేఖర్‌పై పెట్టిన నిరాధారమైన అట్రాసిటీ కేసును వెంటనే కొట్టివేయాలి నిర్మాణాల్లో విచారణ కేజీబీవీ పాఠశాల నిర్మాణంలో జరిగిన నాణ్యత లోపం మరియు ఇసుక అక్రమ తరలింపుపై సమగ్ర విచారణ జరిపించాలి.

# ఆత్మహత్యాకు పాల్పడుతున్న వ్యక్తిని కాపాడిన బోథ్ పోలీసులు

**మద్యానికి బానిసయ్యాడని, తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురైన వ్యక్తి ధన్నూర్ బిలో ఆత్మహత్య ప్రయత్నం.**

**బోథ్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలం కనుగుట్ట గ్రామానికి చెందిన మంత్రి నరసయ్య అనే వ్యక్తి తండ్రి ఇస్తారీ మందలించడంతో మనస్థాపానికి గురై ధన్నూర్ బి గ్రామం వద్ద వీడియో కాల్ ద్వారా తల్లిదండ్రులకు ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటున్నాను తెలియజేయడంతో, సమాచారం తెలుసుకున్న బోథ్ సీఐ డి గురు స్వామి వెంటనే బాధితుని సెల్ఫోన్ ఆధారంగా తన ఉన్న లొకేషన్ తెలుసుకొని డయల్ 100 సిబ్బందిని సంఘటన స్థలానికి పంపగా, ఆత్మహత్య చేసుకుంటున్న బాధితున్ని ఆపి పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకులు మద్యానికి బానిస కాకూడదని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. రేపు



జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో పోలీసు హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్న జాబ్ మేళా నందు పాల్గొని తనకు నచ్చిన ఉద్యోగాన్ని చేయవలసిందిగా సూచించారు. దానికి కావలసిన తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రాణ నష్టం కాకుండా కాపాడిన పోలీసులకు గ్రామస్తులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారి ప్రత్యేకంగా సిబ్బందిని అభినందించారు.

# ఆలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్



**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**
**చోరీ కేసులను ఛేదించిన జైనథ్ పోలీసులు**
**ఓకే కుటుంబానికి చెందిన ఐదుగురు నిందితులు**

**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక ఆలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ను అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ యల్ జీవన్ రెడ్డి తెలిపారు. జైనాథ్ ఎస్.ఐ పి. గౌతమ్ తన సిబ్బందితో కలిసి దీపాయిగూడ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారు. వారిని ఆపి విచారించగా పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు జైనాథ్, బేళా మరియు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన మొత్తం 5 చోరీ కేసుల్లో పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. నిందితులందరూ ఒకే కుటుంబానికి చెందినవారు కాగా, అందులో ఒకరు బాల నేరస్థుడు, ఇద్దరు మహిళలు ఉన్నారని తెలపడం జరిగింది. నిందితుల వద్ద నుండి దొంగలించిన సొత్తుతో కొనుగోలు చేసిన ఒక గ్రాము బంగారు పుస్తె, నగదు రూ.1000/- మరియు రెండు కీప్యాడ్ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో జైనాథ్ సీఐ జి. శ్రావణ్, ఎస్.ఐ పి. గౌతమ్ మరియు బేల ఎస్ఐ ఎల్ ప్రవీణ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం నిందితులను అదుపులోకి తీసుకుని మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. ఈ కేసును సీసీటీవీ కెమెరాల ఆధారంగా చేయించడం జరిగిందని ప్రజలందరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ముందుకు రావాలని ఆదిలాబాద్ డిఎస్పి పిలుపునిచ్చారు.

# బుగ్గ రాజరాజేశ్వర క్షేత్రంలో ఘనంగా అన్నప్రసాద వితరణ

**భక్తులతో కిక్కిరిసిన కన్నాల క్షేత్రం..**

**అన్నదానశీ నిర్వహించినకౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్..**

**బెల్లంపల్లి, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, మూడు కొండల మధ్య స్వయంభూగా వెలిసిన కన్నాల గ్రామం శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంతో నిండిపోయింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ 3వ వార్డు నూతన కౌన్సిలర్ శ్రీమతి బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం భారీ 'మహా అన్నప్రసాద వితరణ' కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆధ్యాత్మిక వాతావరణంలో సేవా కార్యక్రమం ముక్కంటి శివుడు నిరంతరం ప్రవహించే 'బుగ్గ' నీటి ధారల మధ్య కొలువై ఉన్న ఈ పుణ్యస్థలంలో స్వామివారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు, అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కౌన్సిలర్ కుటుంబం చూపుతున్న ఈ సేవా దృక్పథాన్ని భక్తులు కొనియాడారు. 'అన్నదాత సుఖీభవ' అంటూ హృదయ పూర్వక ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ మాట్లాడుతూ.. "సమాజ సేవలో భాగంగా, భక్తుల సౌకర్యార్థం ఇలాంటి పుణ్య కార్యక్రమాలు నిర్వహించడం తన అదృష్టమని తెలిపారు. ఆ శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు" ఆమె పేర్కొన్నారు. మతపరమైన విశ్వాసాలు, సేవా భావం కల గలిసిన ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కౌన్సిలర్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# బీమా చెక్కు అందజేత

**కడెం, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కడెం మండలం పాండవాపూర్ గ్రామానికి చెందిన బండి గంగన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా 10 లక్షల 31,వేల 250 రూపాయలు అందజేశారు. సోమవారం ఆ గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ డీజీఎం సురేష్, డిఎం రవిలు ఆ వ్యక్తి నామిని అయిన భార్య అమృతకు ఈ నగదు అందజేసినట్లు ఆ శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ఆడే విజయ ఉత్తం, కడం ఎస్ఐ సాయికుమార్, ఇన్సూరెన్స్ సీనియర్ మేనేజర్ వినోద్ కుమార్, సిబ్బంది బెనిట్, అశోక్, ప్రవీణ్, రమేష్, డివో పోకవేణి మల్లేష్, దేవేందర్, వేణు గౌడ్, పలువురు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరవేని రాయమల్లు తన భూమికి సంబంధించి పాత పట్టాదారు పాసుపుస్తకం ఉందని, నూతన పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన దుర్గం మల్లేష్ తనకు సమీకృత కూరగాయల మార్కెట్ లో కేటాయించిన దుకాణాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన బోయ పోచం తనకు పూర్వీకుల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆల్ ఇండియా ఎస్.సి./ఎస్.టి. ఐక్యవేదిక ప్రతినిధి పెరుగు తిరుపతి తన దరఖాస్తులో లక్షెట్టిపేట మండలం ఉత్కూరు చౌరస్తాలో గురువారం జరుగుతున్న వారసంతను వ్యవసాయ మార్కెట్ యార్డు ఏరియాకు మార్చాలని కోరారు. రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి గుంట నాగరాజు తన దరఖాస్తులో డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించాలని కోరారు. వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పొలంపల్లి మల్లయ్య, పొలంపల్లి మధునయ్యలు తమకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని పెద్దమనషుల సమక్షంలో పాలి పంపకం చేసుకున్నామని, తమ వాటాకు వచ్చిన భూమిని కొందరు ఒప్పందాన్ని ఉల్లంఘించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటనపై తగు విచారణ జరిపి, అట్టి రిజిస్ట్రేషన్ ను రద్దు పరచి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామానికి చెందిన దుర్గం సుమన్ తనతోపాటు మరి కొంతమంది రైతులకు షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ నుండి బోర్ పాయింట్ గుర్తించి బోర్ చేయడం జరిగిందని, ఇట్టి బోరులకు విద్యుత్తు లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామపంచాయతీలలోని సర్పంచ్, ఉపసర్పంచ్, మున్సిపల్ కార్పొరేషన్/ మున్సిపాలిటీలలోని మేయర్/చైర్ పర్సన్, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లకు ఈ నెల 12వ తేదీన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు సంబంధించి గ్రామాలు, డివిజన్లు/వార్డుల వారీగా పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. సి ఎం. కప్ - 2025 లో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలను పూర్తి చేసుకుని రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీలలో జిల్లా నుంచి పాల్గొని బ్యాడ్మింటన్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పతకాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి'కి వినతుల వెల్లువ

### అర్జీలు స్వీకరించిన కలెక్టర్ కె హరిత



**ఆసిఫాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రజవాణిలో వచ్చిన దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అర్జీదారుల నుంచి దరఖా స్తులు స్వీకరించారు. వాంకిడి మండలంలోని జైత్‌పూర్‌కు చెందిన సరిత తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన శంకరమ్మ తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేసుకు న్నారు. ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామానికి చెందిన మల్లేష్ పత్తి పంట నష్ట పోయినందున పరిహా రం ఇప్పించాలని, సిర్పూర్(టి) మండల కేంద్రానికి చెంది న రవి తాను ప్రభుత్వ భూమిని సాగు చేస్తున్నం దున లావుని పట్టా మంజూరు చేయాలని కోరారు. పెంచికలపేట మండలం పోతెపల్లికి చెందిన సర్పంచ్ పోశన్న తమ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరిం చాలని, జైనూర్ మండలం ఆశపల్లికి చెందిన హరి తన వ్యవసాయ చేనులో సాగునీటి బావి కూలి పోయినం దున మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండ లం గుండి గ్రామానికి చెందిన బిక్కాజీ ఇతర డాటా ఎంట్రీ అపరేటర్లు ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే వివరాలు ఆన్‌లైన్ చేసిన డబ్బులు చెల్లించాలని దరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్(టి) మండలం జైభీంనగర్‌కు చెందిన తులసీ రాం తన తండ్రి వారసత్వంగా వస్తున్న భూమిని పట్టా చేయడానికి దరఖాస్తు సమర్పించారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా నామినికి వచ్చే బెనిఫిట్ డబ్బులు ఇప్పించాలని రెబ్బెన మండలం గోలేటికి చెందిన మల్లేశ్వరి వినతి పత్రం సమర్పించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కపూర్ ప్రాంతంలో శ్వశాన వాటిక నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ కాలనీ వాసులు నాగరాజు, నారాయణ, శైలేందర్, యాదగిరి అర్జీ సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మయ్య, నాయకులు మల్లేష్, అశోక్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

**ఆసిఫాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

రానున్న రోజుల్లో గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధుల నివారణ కోసం 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించాలని కలెక్టర్ కె హరిత సూచించారు. రాష్ట్ర ప్రభురత్వం బాలికలకు ఉచితంగా ఇస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, జిల్లా వైద్యాధికారి సీతారాం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. వ్యాక్సిన్‌పై ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. 9 నుంచి 14 సంవత్సరాల బాలికలు తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని దీంతో గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆసుపత్రి మహిళా సిబ్బంది కలెక్టర్‌ను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు.

**టి-హబ్ మేనేజర్‌పై ఆగ్రహం..**

జిల్లా కేంద్రంలోని టి-హబ్ మేనేజర్ విధులకు గైర్హాజరు అవుతున్నాడని ఆసుపత్రి సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకు రావడంతో ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో దత్తారావు, డీడబ్ల్యూవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. బెజ్జూరు మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో సర్పంచ్ సరోజ హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లతో పాటు క్యానర్సర్ వేగంగా విస్తరిస్తుందని, గర్భాశయ క్యాన్సర్ అరికట్టడానికి ప్రభుత్వం ముందసుర్త చర్యలు చేపట్టిందని, 14 ఏళ్ల బాలికలకు వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్‌లు శావణ్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలి

**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ మండలంలోని వెల్మల్ బొప్పారం గ్రామంలో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు బస్సు సదుపాయం కల్పించాలని సర్పంచ్ రాజ కొండ సాగర్ డీఈఓకు వినతిపత్రం అందించారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోన్ మండల కేంద్రంలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 14 నుంచి పరీక్షలు ప్రారంభమవు తున్న నేపథ్యంలో ఆర్టీసీ ద్వారా బస్సులు ఏర్పాటు చేసిన చొరవ చూపాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వేణు సురేందర్ భీమేష్ తదితరులు ఉన్నారు.



## పాలిటెక్నిక్ కళాశాలలో

## ప్రజా పాలన, ప్రణాళిక కార్యక్రమం

**బెల్లంపల్లి, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అమలు చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ, విద్యాశాఖ సంయుక్తంగా సోమవారం బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ జె. సంపత్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి దావ స్వాతి--రమేష్ బాబు మాట్లాడారు. 2వ వార్డ్ కౌన్సిలర్ నిచకోలా వంశీ కృష్ణ , ఇతర కౌన్సిలర్లు కళాశాలను సందర్శించారు. వారు కళాశాల క్యాంపస్, హాస్టళ్లు, ల్యాబొరేటరీలు వర్క్‌షాప్‌లను పరిశీలించి, కళాశాలలో ఉన్న సౌకర్యాలు పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాలిటెక్నిక్ సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యత, యువతకు ఉపాధి అవకాశాలు నైపుణ్యాభివృద్ధి గురించి వివరించారు. అలాగే 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా క్యాంపస్ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వృక్షారోపణ కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కోరారు. కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రత నిర్వహణ, వృక్షారోపణ కార్యక్రమాలకు మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు, హెచ్‌ఓడీలు (నూణం), సిబ్బంది, విద్యార్థులు క్యాంపస్ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవేందర్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# కళ్లముందే కాలిపోయారు

- విద్యుదాఘాతంతో ఇద్దరి దుర్మరణం..
- దండేపల్లి మండలం మ్యాదరిపేటలో విషాదం





**దండేపల్లి, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

అందరూ చూస్తుండగానే క్షణాల్లో రెండు నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. అప్పటి వరకు అక్కడే తిరిగి అందరితో మాట్లాడిన ఆ ఇద్దరూ కళ్లముందే చనిపోవడంతో వారంతా ఒక్క సారిగా షాక్‌కు గురయ్యారు. దండేపల్లి మండలం మ్యాదరిపేటలో సోమవారం ఓ పెట్రోల్ బంకు నుంచి ఐరన్ స్టాండ్ తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మ్యాదరిపేట గ్రామానికి చెందిన చందనగిరి నాగరాజు(35) హరిహర ట్రేడర్స్‌లో బోలెరో వాహన డ్రైవర్‌గా, మదాపూర్ గ్రామానికి చెందిన చల్ల లక్ష్మినారాయణ(45) హమాలీగా పని చేస్తున్నారు. ట్రేడర్స్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు యజమాని సోమవారం వీరిద్దరినీ పిలిచి పెట్రోల్ బంకులో ఉన్న ఐరన్ స్టాండ్‌ను తన ఇంటికి తరలించాలని వారికి చెప్పాడు. యజమాని చెప్పినట్లు ఐరన్ స్టాండ్‌ను అక్కడి నుంచి తరలిస్తుండగా 11కేవీ విద్యుత్ తీగలకు స్టాండ్ తగలడంతో ఒక్కసారిగా షాక్ కొట్టి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నాగరాజు, లక్ష్మీనారాయణ ఇద్దరూ షాక్‌కు గురై శరీరాలు కాలిపోయి దుర్మరణం పాలయ్యారు. సంఘటన స్థలం వద్ద ఉన్న నాగరాజు బావ వారిని రక్షించే ప్రయత్నం చేసి అతడూ స్వల్పంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే ఆసుపత్రి తరలించారు. సమాచారం అందుకున్న దండేపల్లి ఎస్సై ఎండి తైహసీనొద్దిన్ సిబ్బందితో అక్కడి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న మృతుల కుటుంబసభ్యులు, బంధువులు, పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. ఆవేశంలో పెట్రోల్ బంకు అద్దాలను ధ్వంసం చేశారు. లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి చేరుకుని ఆందోళనకారులను చెదరగొట్టారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు.

**ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి..**

వాహన డ్రైవర్ నాగరాజుకు భార్య మౌనిక, ఎడాది బాబు ఉన్నారు. ప్రస్తుతం మౌనిక ఐదు నెలల గర్భవతి. నాగరాజు పనికి వెళ్తేనే వారి కుటుంబం గడిచేది. ఇప్పుడు నాగరాజు మృతితో ఆయన భార్య మౌనిక కన్నీళ్లపర్యంతమవుతోంది. ఇక లక్ష్మినారాయణ ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే. లక్ష్మినారాయణకు భార్య నరసమ్మ, కూతురు ఉన్నారు. కూరుతు ప్రస్తుతం పదో తరగతి చదువుకుంటోంది. తల్లిదండ్రులు ఇద్దరూ కష్టపడి కూతురిని చదివిస్తున్నారు. లక్ష్మినారాయణ మృతితో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర విషాదం నెలకొంది.

**బంక్ యజమాని ఇంటి ఎదుట ఆందోళన..**

విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి చెందడంతో బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని మృతుల కుటుంబసభ్యులు, గ్రామస్థులు బంక్ యజమాని ఇంటి ఎదుట రెండు గంటల పాటు ఆందోళన చేపట్టారు. నష్టపరిహారం చెల్లించే వరకు మృతదేహాలను తొలగించే ప్రసక్తి లేదని అక్కడే బైఠాయించారు. దీంతో ఇరు గ్రామాల పెద్ద మనుషుల సమక్ష్యంలో బంక్ యజమానితో చర్చలు జరిపారు. పరిహారం చెల్లించడానికి బంక్ యజమాని అంగీకరించడంతో ఆందోళన విరమించారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

**నేరడిగొండ, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

క్రీడల వల్ల మానసిక ఉల్లాసం తో పాటు గ్రామాల మధ్య సత్సబంధం పెరుగుతోందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన మేగా క్రికెట్ టోర్నమెంట్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువకులతో కలిసి బ్యాటింగ్ చేస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం లబిస్తోందని అన్నారు. యువకులు తీవ్రమైన ఎండల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను కొనసాగిస్తూ పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి





**మంచిర్యాల, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

# సమర్థవంతంగా అమలు చేయాలి

**తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన 2026 సంవత్సరం డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి కార్యక్రమాన్ని అధికారులందరూ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన 2026 వ సంవత్సరపు డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులందరికీ ఉపయోగకరంగా ఉండేలా డైరీలో ప్రభుత్వ ఉత్తర్వులను పొందుపరచడంతో పాటు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల సమాచారాన్ని పొందుపరచడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు తమ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని, రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని, మరమ్మత్తుల నిర్వహణ చేపట్టాలని, పనికిరాని వస్తువులను తొలగించాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి జిల్లాను ప్రగతి పథంలో అగ్రగామిగా నిలపడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శివకుమార్, రామారావు, సలహాదారులు రాజేందర్ దేశ్ పాండే,ఉపాధ్యక్షులు రాజేష్, వామన్ రావు, రజనీకాంత్, సంయుక్త కార్యదర్శులు అనిల్, నరేష్, మహేష్ ప్రచార కార్యదర్శులు సంతోష్, క్రీడల నిర్వహణ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సంతోష్, భగత్ రమేష్, సరోజ, నగేష్ రెడ్డి రమణాచారి, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 16న పొనకల్ వారసంత వేలంపాట

**జన్నారం, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం వీక్లీ బజార్ ప్రతి మంగళవారం దిన సంత ప్రతి రోజు నిర్వహణ కోసం గ్రామపంచాయతి కార్యాలయములో వేలం జరుపబడును. సరియైన పాట రాకపోతే తిరిగి తేది 18.03.2026 రోజున ఉదయం 10 గంటలకు వారసంత దినసంత వేలం జరుపబడును. కావున ఆసక్తి గలవారు ఇట్టి వేలంలో పాల్గొనాలని పంచాయతీ సెక్రటరీ రాహుల్ అన్నారు షరతులు వారసంత వేలం పాటలో పాల్గొనే వారి వద్ద నుండి 20,000/ రూపాయలు డిపాజిట్ గా దినసంత పాటపాడు వారి నుండి 10,000/-రూలు డిపాజిట్ ఉం టుంది ఉదయం 8-30 నుండి 11-30 గం వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిపాజిట్లు తీసుకొనబడును. వేలంపాటలో వారసంతగాని దినసంతగాని దక్కించుకున్న వారు పాటలో పాడిన మొత్తాన్ని 75% అదే రోజు చెల్లించి గ్రామపంచాయతి రశీదు పొంది అదే రోజు అగ్రిమెంట్ చేసుకొనవలెను. పూచీకత్తు క్రింద 2 ఆన్లైన్ చెక్కులు మరి యు షూరిటీ ఉన్న వారి 2 ఆన్లైన్ చెక్కులు ఇవ్వాలి. మిగతా నగదుమొత్తం సెప్టెంబర్ 30 లోపు చెల్లించవలెను. లేనిచో ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా వేలంపాట రద్దుచేయబడును పాటపాడువారు గ్రామపంచాయతికి ఎలాంటి పన్నులు, బాకీలు ఉండరాదు. ఉన్నచో బాకీదారు పాటపాడుటకు వీలు లేదు. గ్రామపంచాయతి విదించిన రేట్లను మాత్రమే వసూలు చేయవలెను. ఒకవేళ ఎక్కువ వసూలు చేసినచో చట్టరీత్యా చర్య తీసుకొనబడును.


# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో వచ్చిన బైక్ అదుపుతప్పి ఈదిగామ వద్ద ఉన్న గోల్డెన్ ఫంక్షన్ హాలు ముందు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతులను మంజులాపూర్‌కు చెందిన సృజన్ (33), నటరాజ్ నగర్‌కు చెందిన ప్రఫుల్ (34)గా గుర్తించారు. నిర్మల్ వైపుగా బైక్‌పై వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



# తుపాకీ పట్టిన సంయుక్త..



నాయికా ప్రధానమైన సినిమాలు మహిళా శక్తికి అద్దం పడుతుంటాయి. కథానాయకులతో కలిసి ఆడిపాడటానికే పరిమితం కాకుండా... తమ చుట్టూనే కథల్ని తిప్పుకుంటూ సందడి చేస్తుంటారు కథానాయికలు. అలా హీరోలకి దీటుగా సూపర్‌స్టార్స్‌గా గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లు తెలుగులో చాలామందే. అందుకే నాయికా ప్రధానమైన సినిమా ఎప్పుడూ ఒక్కటైనా సెట్స్‌పై ఉంటుంది. విజయాలకి కేరాఫ్‌గా నిలుస్తున్న సంయుక్త మేనన్ ప్రధాన పాత్రధారిగా 'ది బ్లాక్ గోల్డ్' రూపొందుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి యోగేశ్ కేఎంసీ దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ పతాకంపై రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఈ సినిమాలోని పోస్టర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. అందులో తుపాకి ఎక్కుపెట్టి శక్తిమంతమైన అవతారంలో కనిపిస్తోంది సంయుక్త. 'ఆమె చట్టాన్నే నమ్ముతుంది, గన్‌ని కాదు...' అనే శీర్షికతో విడుదలైన ఆ పోస్టర్ సినిమా కథపైనా ఆసక్తిని రేకెత్తిస్తోంది. "యాక్షన్ డ్రామాతో రూపొందుతున్న చిత్రమిది. సరికొత్త కథనం, వాణిజ్యాంశాలు చిత్రానికి ప్రధాన బలం. ఒక షెడ్యూల్ మినహా చిత్రీకరణ పూర్తయింది. ఈ వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాము"ని సినీ వర్గాలు పేర్కొన్నాయి. మురళీశర్మ, నాసర్, మనీష్ వాద్వా, రాంకి, రవీంద్ర విజయ్, ఆడుకలం నరేన్, బి.వి.ఎస్.రవి, కృష్ణచైతన్య, చంద్రిక రవి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సామ్‌సీఎస్, ఛాయాగ్రహణం: ఎ.వసంత్.



# విజయ్ సినిమాకు కష్టాలు

తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ కెరీర్‌లో అత్యంత ప్రాధాన్యం పొందిన సినిమాల్లో ఒకటిగా భావిస్తున్న జన నాయగన్ ప్రస్తుతం అనేక అడ్డంకులను ఎదుర్కొంటూ వార్తల్లో నిలుస్తోంది. ఈ సినిమా విజయ్‌కు చివరి సినిమా కావడంతో అభిమానుల్లో మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ కు ముందే వరుస సమస్యలు తలెత్తడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ బడ్జెట్ సినిమా మొదట జనవరి నెలలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సింది, కానీ వివిధ కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ముఖ్యంగా సెన్సార్ ప్రక్రియలో వచ్చిన ఆలస్యం సినిమాపై మరింత అనిశ్చితిని సృష్టించింది. తాజాగా సినిమా సెన్సార్ పూర్తవుతుందనే టైమ్ లో మరో బ్రేక్ పడినట్టు తెలుస్తోంది. సెన్సార్ రివ్యూ కమిటీలో ఉన్న ఒక సభ్యుడు అనారోగ్యానికి గురవ్వడంతో ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ కారణంగా సినిమా రిలీజ్ మరింత ఆలస్యం కావచ్చనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడటం వల్ల అభిమానుల్లో కొంత నిరాశ నెలకొంది. విజయ్ కెరీర్‌లో చివరి సినిమా కావడంతో ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా చూడాలని అభిమానులు ఎదురు చూస్తున్నారు. అయితే వరుస అడ్డంకులు తలెత్తుతుండటంతో విజయ్ చివరి సినిమా ఎప్పుడు రిలీజవుతుందనే ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా వినిపిస్తోంది. ఆర్థిక ఒత్తిడి ఎదురయ్యే అవకాశం మరోవైపు ఈ సినిమా భారీ బడ్జెట్‌తో రూపొందిన ప్రాజెక్ట్ కావడం కూడా గమనార్హం. ప్రముఖ నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ సినిమా బడ్జెట్ కూడా గణనీయంగా ఉండటంతో రిలీజ్ లేటవడం నిర్మాతలకు కూడా ఆర్థిక ఒత్తిడిని తీసుకురావచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పెద్ద సినిమాలు సాధారణంగా రిలీజ్ షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగడం చాలా ముఖ్యం. అలాంటి సందర్భంలో సెన్సార్ ఆలస్యం వంటి చిన్న కారణాలు కూడా పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.పూజా హెగ్డే, మమిత బైజు హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ కాంబినేషన్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అనిరుధ్ మ్యూజిక్ ఈ మూవీకి మరో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. తెలుగులో ఈ సినిమాను జన నాయకుడు అనే టైటిల్ తో రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అయ్యారు. విజయ్‌కు తెలుగు రాష్ట్రాల్లో కూడా మంచి మార్కెట్ ఉండటంతో ఈ సినిమా టాలీవుడ్ ప్రేక్షకుల్లో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# అలాంటి మొగుడే కావాలి..

మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ టాలెంటెడ్ నటి మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె 'ఈచట వాహనములు నిలపరాదు' అనే చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత ఈమె రవితేజ హీరోగా రూపొందిన 'ఖిలాడి'లో నటించింది. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టినప్పటికీ ఇందులో మీనాక్షి తన అందాలను భారీ స్థాయిలో ఆరబోసింది. దానితో ఒక్కసారిగా ఈమెకు గుర్తింపు వచ్చింది.ఆ తర్వాత వరుస పెట్టి మీనాక్షికి తెలుగులో అవకాశాలు దక్కుతున్నాయి. ఇప్పటివరకు ఈ నటి చాలా సినిమాల్లో నటించినా విజయాల సంఖ్య మాత్రం తక్కువగానే ఉంది. ఈమెకు నటిగా మంచి గుర్తింపును తీసుకువచ్చిన సినిమాలలో లక్కీ భాస్కర్ మొదటి స్థానంలో నిలుస్తుంది. ఆ తర్వాత ఈమెకు 'సంక్రాంతికి వస్తున్నాం', 'హిట్ ది సెకండ్ కేస్' సినిమాల ద్వారా మంచి గుర్తింపు లభించింది. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ఈమె 'అనగనగా ఒక రాజు' అనే మూవీతో ప్రేక్షకులను పలకరించి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ తనకు కాబోయే భర్తకు ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అనేది చెప్పుకొచ్చింది. మీనాక్షి మాట్లాడుతూ... "నాకు కాబోయే భర్తకు పెద్ద పెద్ద బిజినెస్లు ఉండాల్సిన అవసరం లేదు, కోట్లల్లో సంపాదించాల్సిన అవసరం లేదు. అతను వ్యవసాయం చేస్తే సరిపోతుంది, కానీ అతనికి 100 ఎకరాల భూమి ఉండాలి. వంట బాగా చేయాలి, బట్టలు ఉతకాలి, ఇంటి పనులన్నీ చూసుకోవాలి, ఇలాంటి క్వాలిటీస్ ఉన్న వ్యక్తి నాకు భర్తగా రావాలని ఈ బ్యూటీ కోరుకుంటున్నట్లు తెలుస్తుంది."

# సమష్టి కృషితో విజయం సాధ్యమైంది



- జాతీయ వేదికపై 'పెంబి' ప్రగతి చాటిన కలెక్టర్ అభిలాష అభినవ్
- విశాఖ వేదికకగా నీతి ఆయోగ్ 'బెస్ట్ ప్రాక్టీసెస్' సెమినార్‌లో ప్రసంం
- తెలంగాణ నుంచి నిర్మల్ జిల్లాకు అరుదైన గౌరవం
- వివిధ రంగాల్లో ఫలితాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్





**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌళిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌళిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ వివరించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది. తెలంగాణ నుంచి కేవలం రెండు జిల్లాలు మాత్రమే ఎంపికవ్వడం మన జిల్లాకు గర్వకారణం. పెంబి బ్లాకు విజయ ఖ్యాతి మరోసారి చాటిచెప్పేందుకు ఈ నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ వేదికయ్యింది. పెంబి బ్లాక్ అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు, ప్రజలకు మరొకసారి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇచ్చోడ మండల ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఇచ్చోడ, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' పాల్గొని దరఖాస్తుదారుల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను సవివరంగా విన్న కలెక్టర్, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని రికార్డు గదిని క్షుణ్ణంగా పరిశీలించి, భూ రికార్డుల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పక్కాగా భద్రపరచాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో జాప్యం చేయరాదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు, ఇచ్చోడ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఓ రవీందర్, వివిధ శాఖల మండల అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



## ప్రజల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేలా

# అవగాహన పెంపొందించాలి

### నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు ప్రజలు అప్రమత్తం అయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం, వరదల సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో అవగాహన కల్పించనున్నాయి. ఎన్డిఆర్ఎఫ్ బృందాల అవగాహన కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంతో పాటు, వరద ప్రభావిత మండలాలలో ముందస్తు సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా ఎన్డిఆర్ఎఫ్ బృందాల ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రకృతి వైపరీత్యాల అనుభవాల దృష్ట్యా, వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రకృతి వైపరీత్యాల పట్ల ముందస్తు అవగాహన కల్పిస్తే, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాల నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలను, స్థానిక ప్రజా ప్రతినిధులను, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, లైజనింగ్ ఆఫీసర్ జగదీష్, జిల్లా అగ్నిమాపక అధికారి ప్రభాకర్, డి ఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# నిర్మల్‌కు సాగు నీటి 'సిరి'

**పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు లైన్ క్లియర్!**

**రూ.58.95 కోట్ల నుండి రూ.77.7 కోట్లకు సవరించిన నిధులు**

**లోకేశ్వరం మండల పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు**

**టర్న్‌కీ పద్ధతిలో నిర్మాణం.. ఐదేళ్ల పాటు కాంట్రాక్టర్‌దే బాధ్యత**

**ఐఅండ్‌సీఏడీ శాఖ ద్వారా జీవో 113 విడుదల**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

నిర్మల్ జిల్లాలో సాగునీటి సదుపాయాలను మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లోకేశ్వరం మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఫోర్‌షోర్ ప్రాంతంలో చేపట్టనున్న పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణానికి రూ.77.07 కోట్ల పరిమాణంతో వెరియేషన్ అంచనాకు పరిపాలన అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఐఅండ్‌సీఏడీ (మైనర్ ఇరిగేషన్) శాఖ జీవో 113ను విడుదల చేసింది. గతంలో 2021 ఫిబ్రవరి 6న ఈ పథకానికి రూ.58.95 కోట్లతో పరిపాలన అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. అనంతరం పనుల వ్యయ అంచనాలు పెరగడంతో సవరణ అంచనాను రూ.77.07 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును టర్న్‌కీ పద్ధతిలో నిర్మించి కమిషన్ చేయడంతోపాటు ఐదేళ్లపాటు నిర్వహణ బాధ్యతలు కూడా కాంట్రాక్టర్‌కే అప్పగించనున్నారు.

ఈ మేరకు ఇంజినీర్-ఇన్-చీఫ్ ప్రతిపాదనలు పంపగా, వాటిని ప్రభుత్వం పరిశీలించి ఆమోదం తెలిపింది. పనుల అంచనాలు, రేట్లు, సాంకేతిక ప్రమాణాలు సరైన విధంగా అమలవుతున్నాయో లేదో చూసే బాధ్యత ఆదిలాబాద్ ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్‌కు అప్పగించారు. అలాగే పనులు పూర్తయ్యే వరకు ఖర్చులపై పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ పథకం అమలుతో లోకేశ్వరం మండల పరిసర ప్రాంతాల్లో సాగునీరు అందుబాటులోకి రానుంది.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సన్మానం

**నిర్మల్, మార్చి 9 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నిర్మల్ వైస్ చైర్మన్ అప్పల చక్రవర్తి సన్మానం చేశారు. హైదరాబాదులోని మంత్రి చాంబర్ కార్యాలయంలో మంత్రిని కలిసిన వైస్ చైర్మన్ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ కౌన్సిలర్ ఎస్పీ రాజు ఉన్నారు.

